teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 128 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 29 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మృతి

**నివాళులర్పించిన కేసీఆర్.. కుటుంబ సభ్యులకు పరామర్శ**



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి, సత్యనారాయణ రావు మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఈ సమాచారం అందుకున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా హరీష్‌రావు ఇంటికి చేరుకున్నారు. కార్యకర్తలతో కలిసి వచ్చిన కేసీఆర్ హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి హరీష్ రావుకు ధైర్యం చెప్పారు.

### తీన్మార్ ప్రేరణ ప్రశ్న..


**సర్కార్ చూపు ఎక్కడ..?**

ఆశయాలమీదనా.. ఆశల మీదనా..?
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆశయాలకు.. ఆరు గ్యారెంటీలు అర్థంపడుతున్నాయా.. అడ్డం పడుతున్నాయా..?



రెడ్డి శేఖర్
ఎడిటర్, తీన్మార్ దినపత్రిక







## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కి సర్వం సిద్ధం




**భారీ బందోబస్తు.. కేంద్ర బలగాలు, 1600 మంది లోకల్ పోలీసులు**

- 127 పోలింగ్ స్టేషన్లలో 407 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనలలో 2.90 కోట్ల నగదు స్వాధీనం
- కోడ్ ఉల్లంఘించిన వారిపై 11 కేసులు నమోదు
- బీఆర్ఎస్ అభ్యర్థి సహా మాజీ మంత్రులపై కేసులు నమోదు




## తెలంగాణలో ఆకస్మిక వర్షాలు, వరదల హెచ్చరిక

- రానున్న 24 గంటల్లో అతిభారీ వర్షాలు
- బంగాళాఖాతంలో తీవ్ర రూపం దాల్చిన మొంథా తుపాను
- ఖమ్మం, ములుగు జిల్లాలకు అత్యంత ప్రమాద హెచ్చరిక
- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం.. ఆరెంజ్ అలర్ట్ జారీ



02

## డీప్‌ఫేక్ మోసాలపై హెచ్చరిక

**రక్షణకు 'సేఫ్ వర్డ్' ఉపయోగించండి**

**నగర సీపీ సజ్జనార్ పిలుపు**



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు అధికం అయిపోయాయని, ముఖ్యంగా ఏఐ, డీప్ ఫేక్ క్లోనింగ్‌లతో ఆధునిక తరహా మోసాలు జరుగుతున్నాయని, వీటి నివారణకు 'సేఫ్ వర్డ్'తో

మిగతా 2 లో



తెలుగు చిత్ర పరిశ్రమపై

### సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

సీఎం రేవంత్ రెడ్డికి సినీ కార్మికులు సన్మానం

.. వివరాలు 2లో



### 'మొంథా' తుఫాన్ హెచ్చరిక

పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి తుమ్మల

ఆరు జిల్లాల రైతులతో మంత్రి తుమ్మల సంభాషణ

తేమ శాతం 20% వరకు కొనుగోలు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

.. వివరాలు 2లో


## సుప్రీంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు ఊరట

- హైకోర్టు తీర్పును కొట్టివేసిన సుప్రీంకోర్టు
- మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల కొనసాగింపునకు గ్రీన్ సిగ్నల్



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. సుప్రీంలో 1200 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు ఊరట దక్కింది. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల కొనసాగింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2013లో

మిగతా 2 లో




ఏరో ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే

## ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్) తెలంగాణను 2030 నాటికి దేశ 'ఏరో-ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ లక్ష్య

మిగతా 2 లో

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం రంగంలోకి

## కాంగ్రెస్ మంత్రులు

**డివిజన్ల వారీగా మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు**

**గెలుపే లక్ష్యంగా వ్యూహ రచనలు**



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం డివిజన్ల వారీగా మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. రహమత్ నగర్ డివిజన్ బాధ్యతను కోమటిరెడ్డి

మిగతా 2 లో



### వాహనదారులకు ఢిల్లీ ప్రభుత్వం బిగ్ అలర్ట్

నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాల ప్రవేశం నిషేధం కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం కీలక చర్యలు

04

## జూబ్లీహిల్స్‌లో 'ఆటో' పాలిటిక్స్

**ఆటోడ్రైవర్ల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ**

- పీక్స్ కు చేరుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం
- భవిష్యత్ రాజకీయాలకు దిశానిర్దేశంగా మారబోతోందని అంచనా
- గెలుపు కోసం ప్రధాన పార్టీల ప్రత్యేక వ్యూహాలు

05



## రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**ఫర్టిలైజర్ సబ్సిడీ రూ.3 వేల కోట్లకు ఆమోదం**

**సరసమైన ధరలకు ఎరువుల కొనుగోలుకు నిర్ణయం**




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): దేశంలోని రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం పండుగ లాంటి వార్త చెప్పింది. ఈ మేరకు మంగళవారం ప్రధాన

మిగతా 2 లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కి సర్వం సిద్ధం

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 127 పోలింగ్ స్టేషన్ల లో 407 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు. ఒక్కో పోలింగ్ బూత్ కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేశారు పోలింగ్ అధికారులు. అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లను సిద్ధంగా పెట్టుకున్నామని అధికారులు స్పష్టం చేశారు. 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం చేశామని ఇప్పటికే ఈవిఎం ల ర్యాండమైజేషన్ పూర్తయిపోయిందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల టైంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల 90 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన వారిపై 11 కేసులు నమోదు చేసామని అధికారులు తెలిపారు. అంతే కాకుండా మజీద్ ల వద్ద ప్రచారం చేసినందుకు బీ ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై కేసు నమోదు చేశారు పోలీసులు. ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా మాజీ మంత్రులు మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ లు ప్రచారం చేసినందుకు మరో కేసు నమోదు చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కేంద్ర బలగాలు వచ్చాయి. ఏడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 16 వందల మంది లోకల్ పోలీసులతో భారీ బందో బస్త్ నిర్వహించనున్నట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు అభ్యర్థులు చేసిన ఖర్చుల రిజిస్టర్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులకు చూపించాలని ఆదేశాలు జారీ చేశారు.




పది వేలకు పైగా చేసే ప్రతీ పేమెంట్ చెక్కు రూపంలో ఉండాలని ఆదేశాలిచ్చారు అధికారులు. తెలంగాణలోని జూబ్లీహిల్స్ లో ఎన్నికల సందడి మొదలైంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. అయితే ఈ ఎన్నికల్లో గెలిచి తమ సత్తా చాటుకోవాలని చూస్తోంది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ. మరో వైపు బీజేపీ గెలుపు కోసం తీవ్ర స్థాయిలో కష్టపడుతుంది. అయితే మొదటి నుంచి జూబ్లీహిల్స్ లో ప్రచారం కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ఎలాగైనా ఇక్కడ గెలవాలని చూస్తోంది. మిగిలినా పార్టీలన్ని తమ వంతు కృషి చేస్తున్నాయి. ఏదీ ఏమైనా జూబ్లీహిల్స్ లో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. అయితే బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మరణంతో కార్యకర్తలు, నేతలు మంగళవారం ఎన్నికల ప్రచారానికి విరామం ప్రకటించినట్లు తెలుస్తోంది. మిగిలిన పార్టీలు మాత్రం తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి.

## తెలుగు చిత్ర పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలుగు చిత్ర పరిశ్రమపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళశారం సాయంత్రం హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సినీ కార్మికులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఒకప్పుడు తెలుగుచిత్ర పరిశ్రమ అంటే మదరాసి అని పిలిచేవారని గుర్తుచేశారు. తెలుగు చిత్ర పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించాలని ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ సాయంతో హైదరాబాద్‌కు తీసుకొచ్చారని తెలిపారు. మంగళవారం తెలుగు సినిమాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తోంది. ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు వరిస్తున్నాయని అన్నారు. చిత్రపురి కాలనీకి ప్రపంచ స్థాయి గుర్తింపు రావడానికి ఆనాటి నాయకులు చేసిన కృషిని ఎవరూ మర్చిపోకూడదని చెప్పారు. చిత్రపరిశ్రమను ప్రోత్సహించాలని ఆనాడు తక్కువ ధరకే భూములు ఇచ్చారని తెలిపారు. అంతేగాకుండా కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1964లో నంది అవార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తనకు సినీ కార్మికుల కష్టాలు తెలుసని సినీ కార్మికులను పట్టించుకోనంత స్థాయికి ఇంకా తాను వెళ్లలేదని అన్నారు. సినీ కార్మికుల కోసం నటుడు ప్రభాకర్ రెడ్డి తన సొంత 10 ఎకరాల భూమి ఇచ్చారని వెల్లడించారు. తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి వెళ్లడంలో కార్మికుల కృషి ఉందని కొనియాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గద్దర్ అవార్డులు ప్రారంభించామని తెలిపారు. ప్రపంచ సినిమాకు హైదరాబాద్ కేరాఫ్ కావాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. సినీ కార్మికులు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో సినీ ఇండస్ట్రీకి స్థలాలు కేటాయిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు సినీ కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్స్ నిర్మిస్తామని చెప్పారు.

## 'మొంథా' తుఫాన్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మంచిర్యాల, కామారెడ్డి, నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ ద్వారా 318 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లకు ప్రారంభించామని అన్నారు. కాగా, సోమవారం 72 జిన్నింగ్ మిల్లులలో 784 మంది రైతులకు చెందిన 1,623 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేశామని తెలిపారు. పత్తి క్వింటాలు మద్దతు ధర రూ.8,110 చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 'కపాస్ కిసాన్' యాప్‌లో పత్తి రైతులు నమోదు చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలంటే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779కు సంప్రదించాలని అన్నారు. అదేవిధంగా మంగళవారం నుంచి సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, ప్రైస్ సపోర్ట్ స్కీమ్‌లో మొక్కజొన్న, జొన్నలు చేర్చాలని సోయాపై ఉన్న పరిమితులు ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

## ఏరో ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సాధనకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ ఏరో సంస్థలు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేలా సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

**ఆదిభట్లలో న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ**



టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సంయుక్తంగా రూ.425 కోట్ల పెట్టుబడితో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్ న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ఫెసిలిటీ ద్వారా ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజిన్ల తయారీలో వినియోగించే బేరింగ్ హౌసింగ్ (స్టేషనరీ కాంపోనెంట్), లో ప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ (రొటేటివ్ కాంపోనెంట్)లు తయారు కానున్నాయి. ఈ కొత్త యూనిట్ ద్వారా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గ్లోబల్ ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. హైదరాబాద్ అంటే కేవలం సిటీ ఆఫ్ పెరల్స్ మాత్రమే కాదని 'ప్రొపల్షన్, ప్రెసిషన్, ప్రోగ్రెస్' నగరంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల ఎగుమతులు 2023-24లో రూ.15,900 కోట్లు ఉండగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరిగాయని మంత్రి చెప్పారు. విమాన తయారీ కంపెనీలకు రాష్ట్రం గమ్యస్థానంగా ఉందని, ఇక్కడ తామ కార్యకలాపాలు చేపట్టాలని అంతర్జాతీయ దిగ్గజ ఏరో సంస్థలకు మంత్రి పిలుపునిచ్చారు. ఇంజిన్స్, కాంపోనెంట్స్, కన్వర్షన్స్, స్పేస్, డ్రోన్స్, డిజిటల్, ఏఐ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ వైస్ ప్రెసిడెంట్ డొమినిక్ డూప్, టీజీఐఐసీ ఎండీ శశాంక తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో 'ఆటో' పాలిటిక్స్





హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం క్రమంలో పీక్స్ కు చేరుకుంటోంది. రాష్ట్ర భవిష్యత్ రాజకీయాలకు దిశానిర్దేశంగా మారబోతోందని అంచనా వేస్తున్న ఈ బై ఎలక్షన్‌లో గెలుపు కోసం ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ లో 'ఆటో పాలిటిక్స్' ఇంట్రెస్టింగ్ గా మారింది. ఆటోడ్రైవర్ల సమస్యల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎన్నిక నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ నేతలు ఆటోలలో ప్రయాణించి ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకోగా మంగళవారం మంత్రి సీతక్క ఆటోలో ప్రయాణించడం చర్చనీయాశంగా మారింది. మంగళవారం జూబ్లీహిల్స్ లో ప్రచారం నిర్వహించిన సీతక్క ఈ సందర్భంగా ఆటోలో ప్రయాణించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలకు ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు. పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపట్టిందని తెలిపారు.

**కీ వెపన్‌గా ఆటో పాలిటిక్స్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేశాక తమకు సమస్యలు పెరిగిపోయాయని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సామాన్య ప్రజల ప్రయాణ సౌకర్యాలలో ఆటో కీలకమైన సదుపాయం కావడం వల్ల సందర్భం వచ్చిన ప్రతిసారి ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆటో పాలిటిక్స్ ను ట్రిగ్గర్ చేస్తోంది. ఎన్నికల హామీలో భాగంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామనే హామీని ప్రభుత్వం నెరవేర్చడం లేదంటూనే మహాలక్ష్మి స్కీమ్ వల్ల పురుషులు ఇబ్బందులు పడుతున్నారని కార్నర్ చేస్తోంది. గతంలో అసెంబ్లీ సమావేశాల టైమ్ లోనూ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలపై ఆందోళన చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆటో పాలిటిక్స్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిపక్షాలకు కీ వెపన్ గా మారబోతోందా? అనే చర్చ తెరమీదకు వస్తోంది.

## తెలంగాణలో ఆకస్మిక వర్షాలు, వరదల హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర రూపం దాల్చిన మొంథా తుపాను ప్రభావంతో రానున్న 24 గంటల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో ఏపీ, తెలంగాణతో పాటు ఒడిశాలో బుధవారం ఉదయానికి ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని తెలిపింది. లోతట్టుప్రాంతాల ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేసి, పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించింది. ప్రస్తుతం ఈ తుపాను మచిలీపట్నానికి 120, కాకినాడకు 200, విశాఖకు 290 కిలోమీటర్ల దూరంలో ఉందని, సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం - కాకినాడ మధ్యలో తీరందాటుతుందని పేర్కొంది. తీరం దాటిన తర్వాత కూడా నేడు కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం జిల్లాల్లో ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. అదేవిధంగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఒడిశాలోని గజపతి, గంజాం జిల్లాల్లో వరదలు వచ్చే ఛాన్స్ ఉందని, ఆయా జిల్లాల అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించింది. అలాగే మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## డీప్‌ఫేక్ మోసాలపై హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

రక్షణ పొందాలని హైదరాబాద్ నగర సీపీ సజ్జన్నార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. డీప్‌ఫేక్ మోసాలను ఎదుర్కొనేందుకు 'సేఫ్ వర్డ్'ఉపయోగించాలని సజ్జనార్ సూచించారు. తెలంగాణలో డీప్ ఫేక్, సైబర్ మోసాల కేసులు విపరీతంగా పెరుగుతున్నందున, వీటి బారిన పడకుండా ఉండేందుకు నమ్మకమైన పరిచయస్తుల నడుమ 'సురక్షిత పదం' (సేఫ్ వర్డ్)ను ఉపయోగించాలన్నారు. మంగళవారం తన 'ఎక్స్' ఖాతాలో నగర సీపీ సజ్జన్నార్ ఏఐ సాధనాలు ఇప్పుడు ఆశ్చర్యకరమైన ఖచ్చితత్వంతో ముఖాలు, గొంతులను క్లోనింగ్ చేయగలవన్నారు. దీంతో మోసగాళ్లు మన స్నేహితులు, సహోద్యోగులు లేదా అధికారుల మాదిరిగా కూడా నటించగలరని సజ్జనార్ హెచ్చరించారు. ఏఐ,డీప్‌ఫేక్‌ల యుగంలో 'సురక్షిత పదం' బలమైన రక్షణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం రంగంలోకి "కాంగ్రెస్" మంత్రులు

మొదటి పేజీ తరువాయి

వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి. బోరబండ డివిజన్ బాధ్యతను సీతక్క, మల్లు రవికి. వెంగల్ రావు నగర్ డివిజన్ బాధ్యతను తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరికి, సోమాజిగూడ డివిజన్ బాధ్యతను శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కు, షేక్ పేట డివిజన్ కొండా సురేఖ, వివేక్‌కు, ఎర్రగడ్డ డివిజన్ దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావుకు, యూసఫ్ గూడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. మరోవైపు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియ కీలక దశకు చేరుకున్నది. ప్రధాన పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా ఇప్పటికే మంత్రులు ప్రచారంలో నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలు చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌పైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలు తిప్పికొడుతూ ప్రజలకు వివరిస్తున్నారు.

## రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఫర్టిలైజర్ సబ్సిడీ రూ.3 వేల కోట్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అన్నదాతలకు ఎరువులను సరసమైన ధరలకు కొనుగోలు చేయగలిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అంతర్జాతీయ ఎరువుల మార్కెట్‌లో హెచ్చుతగ్గులకు అనుగుణంగా ధరలను సమతుల్యం చేయడం, %యూరియా% వంటి ఎరువుల రిటైల్ ధరను కాపాడటం ఈ ఫర్టిలైజర్ సబ్సిడీ ప్రధాన లక్ష్యమని సమాచారం. ముఖ్యంగా ఈ సబ్సిడీతో రైతులకు ఎరువులు నిరంతరం అందుబాటులో ఉండటం, ఆహార భద్రత, వ్యవసాయ వృద్ధి మద్దతుకు ఊతం ఇవ్వనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంలో దేశంలోని 14.6 కోట్ల మంది అన్నదాతలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది.

## సుప్రీంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు ఊరట

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి ఏపీలో కారుణ్య నియామకాల కింద 1200 మంది ఎంపీహెచ్‌ఎస్‌లు ఉద్యోగం పొందారు. అయితే, ఆ నియామక ప్రక్రియను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. విచారణ సందర్భంగా ఆ 1200 మందిని కారుణ్య నియామకం కింద నియమించామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు 1200మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల నియామకాల్ని రద్దు చేసింది. దీనిపై ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

తాజాగా విచారణ చేపట్టిన దేశ అత్యున్నత న్యాయ స్థానం తెలంగాణ హైకోర్టు తీర్పును కొట్టివేసింది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు వారి ఉద్యోగాల్లో కొనసాగించవచ్చని కీలక తీర్పును వెలువరించింది.



# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): చేపలు పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

మంగళవారం గణపురం రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల రూపాయలు విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా గణపురం సెంటర్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 450 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఘనపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారు లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

## మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నాం: ఎమ్మెల్యే రేవూరి



పరకాల, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ ) సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వానిబంధనల ప్రకారం డైరీని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడి కూడా మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఒ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు ఆసుపత్రులు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,మేధా హాస్పిటల్, సంజీవని ఈఎన్టి హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి గదులను పరిశీలించారు ఆక్సిజన్ తో కూడిన పడకలను తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ ప్రకారంగా అన్ని వివరాలను బోర్డుపైన నమోదు చేశారా లేదా అని వివాలను ఆరా తీశారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది వివరాలను బోర్డుపై ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలోని అన్ని ఆసుపత్రులు గైడెన్స్ ప్రకారంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏ ఆసుపత్రిగాని రిజిస్టర్ లేకుండా పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వాటికి అయ్యే ఫీజుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు రోగుల కోసం స్ట్రక్చర్లు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు. ఆస్పత్రి ఫార్మసీ ఎవరి పేరు మీద ఉందో ఫార్మసీలో వారు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అన్ని విభాగాల్లో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని ఫైర్ సర్వీస్ లలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బంది సెక్యూరిటీ ట్రైనింగ్ ఇవ్వాలని తెలియజేశారు. ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ల పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# ఈ నెల 30 న విద్య సంస్థల బందుకు సహకరించాలి

## ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో వీసీ, రిజిస్టర్ లకు బందు నోటీస్ అందజేత

## మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



హనుమకొండ, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ఈ నెల 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్య సంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ మరియు రిజిస్టర్ కి బందుకు సహకరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బంధు నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాల లు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలను మరియు యూనివర్సిటీలను బంద నిర్వహించడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందాం అంటే విద్య సంస్థల యజమాన్యాలు ప్రభుత్వం చెల్లించవలసిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తేనే ఇస్తామని అంటున్నారు అన్నారు. దీని వలన విద్యార్థులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చదువు ను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బందుకు అన్ని విద్య సంస్థల యాజమాన్యాలు మేధావులు పూర్తిగా సహకరించి విద్య సంస్థల బందును విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ రాజేష్ సూరజ్ రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పేమెంట్లపై అవగాహన పెంచుకోవాలి

## "ఆర్బీఐ ఈ-బాత్" కార్యక్రమంలో 1930 పై విస్తృత ప్రచారం






వరంగల్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఇన్చార్జి ప్రిన్సిపల్ చందా రమణాకర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, గీసుగొండ నందు ఈ-బాత్ (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ అండ్ ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించబడింది. లీడి డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజు పర్యవేక్షణలో "ఆన్ లైన్ పేమెంట్ పద్ధతులు, బ్యాంకింగ్ సెక్టర్ లో పలు నూతన అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక సూచనలు చేసారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఫోన్ బ్యాంకింగ్, యూపీఐ పేమెంట్ల పై విద్యార్థులు కూలంకశంగా నేర్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో పారదర్శక పాలనలో భాగంగా కరెన్సీ రహిత సమాజం రాబోతుందని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిలో కూడా యూసర్ ఐడీ, పాస్ వర్డ్, పిన్ నంబర్లను ఎవ్వరికి కూడా షేర్ చేయకూడదని అన్నారు. ఆర్బీఐ ప్రతినిధులు సత్యజిత్ ఘోష్, వెంకటరమణ మాట్లాడుతూ యూపీఐ పేమెంట్లలో క్యూ.ఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) చాలా ముఖ్యమైనదని, దీనిని అన్ని ఆన్ లైన్ మార్కెటింగ్ సంస్థలు (అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బ్లింకిట్ తదితర) వాడుతున్నాయని అన్నారు. విద్యార్థులు తమ పేమెంట్లు, బ్యాంకు ఖాతా వివరాలను తరచూ చెక్ చేసుకోవడం ముఖ్యమని తెలుపుతూ, ఎటువంటి ఫిర్యాదులున్నా 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చని అన్నారు. ఈ రోజుల్లో పోలీసులని, బ్యాంకు అధికారులమని పరిచయం చేసుకుంటూ డిజిటల్ అరెస్ట్ కు గురి చేస్తున్నారని వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల టెలి మానస ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ రాజ్ కుమార్ లైబ్రేరియన్, జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ యం. మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ అన్ ఆగ్రికల్చర్ మెకనైజేషన్" పథకం ద్వారా సబ్సిడిలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని, ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు - 2496, పవర్ స్ప్రేయర్లు - 452, రోటవేటర్లు - 178. సీడ్ కం ఫర్టి డ్రిల్స్ - 36 డిస్క్ హారో/కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / MB -ప్లవ్స్ - 222, బండ్ ఫార్మర్స్ - 9, పవర్ వీడర్స్ - 17, బ్రష్ కట్టర్స్ - 33 పవర్ టిల్లర్స్ - 25 మరియు స్ట్రా బౌలర్స్ - 29 అందుబాటులో ఉన్నాయని SC, ST మరియు మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగితా రైతులకు 40 శాతం రాయితి పై కలవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావలసిన పత్రాలు:- పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ RC, తో పాటు దరఖాస్తు ఫారం నింపి సంభందిత మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సర్దార్ 150 ఐక్యత ప్రచారం ప్రారంభం

ములుగు జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత భారత్ పాదయాత్రలను నిర్వహించనుంది. ఈ పాదయాత్ర వివరాలను మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల నేడు ములుగులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

**ఆ వివరాలు:**

**భారత ఉక్కు మనిషి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 ఒక జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరఫున కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత ద్వారా అక్టోబర్ 6వ తేదీన సర్దార్ ఏ150 ఐక్యత మార్చ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

భారతదేశం యొక్క ఖ్యాతిని చాటి చెప్పడం మరియు మన ప్రజాస్వామ్య అంశాలని పరిపుష్టం చేయడంతో పాటుగా దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఆలోచనను అనుసరించి రూపొందిన ఈ కార్యక్రమంలో కీలకమైన ప్రతి ఒక్కరిని యువత నుంచి వయో వృద్ధుల వరకు అందరూ పాలుపంచుకునేలా చేయనుంది.

దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ద్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకి ఘన నివాళి అర్పించనుంది. ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతలను దేశ యువతలో పెంపొందించ చేయడము లక్ష్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన నేతల త్యాగాలను స్మరించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత తమ దైనందిన, సామాజిక జీవితంలో ఏక్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ వంటి అంశాలను భాగం చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. డిజిటల్ దశలో ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమం గౌరవ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవియ చేతుల మీదుగా అక్టోబర్ ఆరవ తేదీన డిజిటల్ రూపంలో ప్రారంభమైంది. ఈ డిజిటల్ విధానంలో సోషల్ మీడియా వ్యాస రచన, సర్దార్ఏ150 యంగ్ లీడర్స్ ప్రోగ్రాం క్విజ్ కాంపిటీషన్స్




ఉండనున్నాయి. ప్రచార దశ సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ అనేది ఈ క్రింది దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు.

1.జిల్లాస్థాయి పాదయాత్రలు ( అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు) అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారు. ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంప్స్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు డ్రగ్స్ రహిత భారత దేశం పై ప్రతిజ్ఞలు చేయనున్నారు. పాదయాత్రలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి లేదా విగ్రహానికి నివాళులర్పించడం ఆత్మ నిర్భరభారత్ ప్రతిజ్ఞ చేయటం ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సర్టిఫికెట్ల ప్రధానం ఉండనుంది. రాష్ట్రాల్లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని యువజన సర్వీసుల శాఖ మంత్రులు స్థానిక లోక్సభ మరియు రాజ్యసభ సభ్యులను కలుపుకొని జిల్లా అధికారులు, మై భారత్, Ncc అధికారుల సమన్వయంతో ఆయా జిల్లాల్లో మరియు పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలను నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలచే బలమైన భాగస్వామ్యాన్ని కల్పించి శక్తివంతమైన నాయకత్వం రూపొందించేందుకు కృషి చేస్తారు.

2. జాతీయ మార్చ్ (నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 2025)

సర్దార్ పటేల్ పుట్టిన ప్రాంతమైన కరంసద్ నుంచి కివాడియాలో ఉన్న స్టాచూ ఆఫ్ యూనిటీ వరకు 150 కిలోమీటర్ల మార్చ్ కొనసాగనుంది.


పాదయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో మేరా యువభారత్, ఎన్ఎస్ఎస్ మరియు ఇతర యువ నాయకులతో ముందస్తు కార్యక్రమాలు మరియు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. భారతదేశం యొక్క విశిష్ట సంస్కృతిని సర్దార్ పటేల్ జీవితం రూపంలో 150 పిట్ స్టాప్ ల ద్వారా తెలియజేయనున్నారు. కేంద్ర మంత్రితో 150 మంది యువ నాయకులు ఈ పాదయాత్రలో కలిసి నడవనున్నారు. ప్రతిరోజు సాయంత్రం సర్దార్ పటేల్ యొక్క జీవితం మరియు విజయాలని సర్దార్ గాథ పేరుతో సుప్రసిద్ధ స్కాలర్లు తెలియజేయనున్నారు.

అన్ని రకాలైన రిజిస్ట్రేషన్ మరియు కార్యక్రమాలు మై భారత్ పోర్టల్ https://mybharat. gov.in/pages/unity_march ద్వారా నిర్వహించబడతాయి. భారతదేశ వ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకోవడానికి మరియు చారిత్రాత్మక అంశంలో భాగస్వామ్యం పంచుకోవడానికి ఆహ్వానించబడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మేరా యువభారత్ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ, వివిధ విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి.

ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, DYSO మాలోత్ సర్దార్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, NSS జిల్లా కన్వీనర్ CH ప్రసన్ కుమార్, కార్యక్రమానికి భారత ప్రభుత్వం చే నామినేటె చేయబడిన రమేష్ , రాజు నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో చారిత్రక చెరువు పునరుద్ధరణకు హైడ్రా అడుగు

## సర్వాంగ సుందరంగా సిద్ధమౌతున్న బమ్మృక్నుద్దౌలా చెరువు



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): హైడ్రా చెరువుల పునరుద్ధరణ చేపట్టిన విషయం తెలిసిందే. గతంలో నగరంలోని చారిత్రక చెరువు బతుకమ్మకుంటను పునరుద్ధరణ చేసిన హైడ్రా మరో చారిత్రక చెరువు పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తి చేసింది. పాతబస్తీలో చారిత్రక 'బమ్మృక్నుద్దౌలా' (బుమ్రుక్ దావాల) చెరువు సర్వాంగ సుందరంగా సిద్ధమౌతోంది. నవంబరు నెలాఖరు నాటికి ఈ చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలనే లక్ష్యంతో హైడ్రా పని చేస్తోంది. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం బమ్మృక్నుద్దౌలా చెరువు పునరుద్ధరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ చెరువును జాతి సంపదగా భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ గుర్తు చేశారు. ఆ క్రమంలోనే చెరువు ఆక్రమణలను గత ఏడాది ఆగస్టు నెలలో తొలగించినట్టు చెప్పారు. 18 ఎకరాలకు పైగా ఉన్న ఈ చెరువు కేవలం 4.12 ఎకరాలకు పరిమితమైపోగా ఆక్రమణలను తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్న ట్టు పేర్కొన్నారు. ఇప్పుడు చెరువును 18 ఎకరాల మేర విస్తరించి వరద కట్టడితోపాటు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని హైడ్రా కమిషనర్ చెప్పారు. చెరువులోకి వరద నీరు చేరేలా నిండితే పోయేలా నిర్మిం చిన ఇన్లెట్లు, ఔట్లెట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు.

**చెరువు చుట్టూ ఆకర్షణలు**

చెరువు చుట్టూ బండ్ నిర్మించి వాకింగ్ ట్రాక్లు నిర్మిస్తున్నారు. అలాగే చెరువు కట్ట చుట్టూ ఫెన్సింగ్ నిర్మిస్తున్నారు. అలాగే చెరువు లోపలి వైపు కూడా ఎవరూ లోనకు వెళ్లకుండా గట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారులు ఆడుకునేందుకు ఇరువైపులా ప్లే ఏరియాలు ఏర్పాటు చేస్తునారు. అలాగే వృద్ధులు సేద దీరే విధంగా అక్కడ సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పార్కులు నిర్మిస్తున్నారు. ఓపెన్ జిమ్లు ఏర్పాటు చేస్తున్నారు. చెరువు చుట్టూ రహదారులు నిర్మించడంతో పాటు గ్రీనరీని పెంచే విధంగా మొక్కలు నాటుతున్నారు. పచ్చిక బైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. నాటి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షిస్తూనే నగిషీలు చెక్కుతున్నారు. నిజాంల కాలంలో రాతితో నిర్మించిన బండ్ను చెక్కు చెదరకుండా కాపాడుతూ మరింత పటిష్టం చేస్తున్నారు. చెరువులో కూడా మట్టిలో కలిసిపోయిన నాటి రాళ్లను బయటకు తీసి భద్రపరుస్తున్నారు. ఔట్లెట్కు మళ్లీ గేట్లు బిగిస్తున్నారు. స్థానిక నివాసితులు అక్కడకు వచ్చి సేదదీరేవిధంగా రూపొందించడమే కాకుండా సీసీటీవీ కెమేరాలను ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేస్తున్నారు.

**చరిత్ర ఎంతో ఘనం**

చార్ సౌ షహర్ హమారా 435 ఏళ్లకు పైబడిన చరిత్ర ఈ నగరానిది. అడుగడుగునా చారిత్రక ఆనవాళ్లు, ఎన్నో విశేషాలు మన సొంతం. అలాంటి కోవలోకే వస్తుంది. 1770లో హైదరాబాదు మూడవ నిజాం సికందర్ జాకు ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్నుఉద్దౌలా నిర్మించిన బమ్మృక్నుద్దౌలా చెరువు. ఈ చెరువుకు సంబంధించిన సమాచారం స్థానికంగా ఉన్న వృద్ధులు పలు విధాలుగా వివరిస్తున్నారు. చారిత్ర ఆనవాళ్ల ప్రకారం వంద ఎకరాలకు పైగా ఈ చెరువు విస్తరించి ఉండేదని, రాజేంద్రనగర్, ఆరాంఘర్, కాటేదాన్ ప్రాంతాల నుంచి వచ్చే వరద ఈ చెరువుకు చేరేదని చెబుతున్నారు. నిజాంల కాలంలో మీరాలం ట్యాంక్ను రాజులు, బమ్మృక్నుద్దౌలా చెరువును రాణులు స్నానాలకు వినియోగించేవారని చెబుతున్నారు. అలాగే బమ్మృక్నుద్దౌలా చెరువులో వనమూలికల చెట్లు, కొమ్మలు వేసి, ఆ దిగువన నిర్మించిన బావిలోకి వచ్చిన ఊట నీటిని తాగేందుకు వినియోగించేవారని మరి కొంతమంది వివరిస్తున్నారు. ఔషధగుణాలున్న ఈ నీటిని మాత్రమే నిజాంలు వినియోగించేవారంటున్నారు. అంతే కాదు ఈ చెరువు చుట్టు సువాసనలు వెదజల్లే పూల మొక్కలు విరివిగా ఉండేవని, ఆ పూలన్నీ చెరువులో పడడంతో ఇక్కడి నీటిని సెంటు తయారీకి వినియోగించేవారని, ఇందుకోసం అరబ్ దేశాలకు ఇక్కడి నీరు తీసుకెళ్లేవారంటున్నారు. ఇలా ఎంతో చరిత్ర ఉన్న ఈ చెరువు మళ్లీ పునరుద్ధరణకు నోచుకోవడం చాలా ఆనందంగా ఉందని పలువురు సంబర పడుతున్నారు.

# క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): క్రీడలు గిరిజన యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, స్వావలంబనకు మార్గం చూపుతాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తెలంగాణ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కెనో స్ప్రింట్ రేసులు హుస్సేన్సాగర్లో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పది రాష్ట్రాల జట్ల మధ్య జరిగే రేసు పోటీలకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరిస్తుంది అని అన్నారు. హుస్సేన్సాగర్లో జరుగుతున్న జాతీయ స్థాయి కెనో స్ప్రింట్ రేసులు తెలంగాణ గిరిజన యువత ప్రతిభకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందించడం ద్వారా క్రీడా రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం అని మంత్రి పేర్కొన్నారు. సబ్యసాచి ఘోష్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నిరంతర సాధన, శాస్త్రీయ శిక్షణా విధానాలు అనుసరించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమవుతుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని యువతలో పెంపొందించుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. ఈ జాతీయ కెనో స్ప్రింట్ రేసుల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, అస్సాం, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర రెడ్డి, సంస్థ డైరెక్టర్ డా. సముజ్వల, గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల ఘటనపై స్పందించిన బండి సంజయ్

**బాధ్యులపై పోక్సో కేసు నమోదు చేయాలి**

**వ్యవహారంలో అందరి నిర్లక్ష్యం ఉందని కేంద్ర మంత్రి బండి వ్యాఖ్య**



కరీంనగర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటపై తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ లైంగిక వేధింపుల ఘటనపై ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాత్రపై పోలీసుల విచారణ కొనసాగుతోందని అన్నారు. ఇప్పటికే ప్రధాన నిందితుడు అటెండర్ యాకూబ్ బాషా పై పోక్సో కేసు నమోదైందని, ఈ మొత్తం వ్యవహారంలో అందరి నిర్లక్ష్యం ఉందన్నారు. బాధ్యులపై కూడా అవసమైతే పోక్సో కేసు నమోదు చేయాలని సూచించారు. ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సీరియస్గా ఉన్నారని పేర్కొన్నారు. ప్రాథమిక విచారణ ఆధారంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. విషయం పిల్లల భవిష్యత్తుతో ముడిపడి ఉందని అంతా సమయమనం పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా కల్పించాలన్నారు. ఇక వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్యపై ప్రశ్నించగా విద్యార్థి మరణం దారుణమని అన్నారు. బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని కామెంట్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధమని బండి సంజయ్ అన్నారు.

# ఢిల్లీ ప్రభుత్వం వాహనదారులకు బిగ్ అలర్ట్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ప్రభుత్వం వాహనదారులకు బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఆ రోజు నుంచి ఆ వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది. ఢిల్లీలోని కాలుష్యం ఊపిరాడకుండా చేస్తోంది. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే నవంబర్ 1 నుండి, BS-VI నిబంధనలకు అనుగుణంగా లేని అన్ని కమర్షియల్ వాహనాలను ఢిల్లీలోకి ప్రవేశించడాన్ని ప్రభుత్వం నిషేధిస్తుంది. ఈ ఉత్తర్వును కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ జారీ చేసింది. ముఖ్యంగా శీతాకాలంలో కాలుష్య స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, ఢిల్లీ గాలి నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీ రవాణా శాఖ జారీ చేసిన పబ్లిక్ నోటీసు ప్రకారం, ఇప్పుడు BS-VI నిబంధనలకు అనుగుణంగా ఉన్న కమర్షియల్ వాహనాలను మాత్రమే ఢిల్లీలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. కఠినమైన BS-VI (భారత్ స్టేజ్ 6) ఉద్గార ప్రమాణాలకు కట్టుబడి ఉండే ఈ వాహనాలు కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీ వెలుపల రిజిస్టర్ అయిన BS-IV కంప్లైంట్ కమర్షియల్ వాహనాలను అక్టోబర్ 31, 2026 వరకు ఢిల్లీలో నడపడానికి అనుమతించింది. దీని తరువాత, BS-VI కంప్లైంట్ వాహనాలను మాత్రమే రాజధానిలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. ఢిల్లీలో నమోదైన కమర్షియల్ వాహనాలను, BS-VI కంప్లైంట్ డీజిల్ వాహనాలు, BS-IV డీజిల్ వాహనాలు (అక్టోబర్ 31, 2026 వరకు), CNG, LNG లేదా ఎలక్ట్రిక్ వాహనాలతో సహా కొన్ని వాహనాలకు ఈ ఉత్తర్వు కింద మినహాయింపు ఇచ్చారు. అదనంగా, గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ కింద ఇతర పరిమితులు అమలులో ఉంటాయి, ఇవి ఢిల్లీలోని గాలి నాణ్యత స్థాయిల ఆధారంగా యాక్టివేట్ అవుతాయి. శీతాకాలంలో వాహన ఉద్గారాలను నియంత్రించడం లక్ష్యంగా అక్టోబర్ 17న జరిగిన CAQM సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నుండి జనవరి వరకు ఢిల్లీ గాలి నాణ్యత గణనీయంగా క్షీణిస్తుంది, దీనికి కారణం వాహన ఉద్గారాలు, చెత్త దహనం, వాతావరణ పరిస్థితులు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ప్రభుత్వం BS-VI నిబంధనలకు అనుగుణంగా లేని అన్ని కమర్షియల్ వాహనాలను ఢిల్లీలోకి ప్రవేశించడాన్ని ప్రభుత్వం నిషేధిస్తుంది.




# ఎల్ఐసీ ఉనికికే ప్రమాదం!

అదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవకతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాల సీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘువులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# డాక్టర్ ఆత్మహత్య కేసులో కొత్త విషయాలు

- ప్రశాంత్ బంకర్ అనే టెక్కీకి కూడా భాగస్వామ్యం
- ఆ దిశగా పోలీసుల ముమ్మర దర్యాప్తు



**ముంబై, అక్టోబర్ 28:** మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న మహిళా డాక్టర్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యురాలి ఆత్మహత్య కేసును కొలిక్కి తీసుకొచ్చేం దుకు పోలీసులకు కీలకమైన ఆధారాలు లభించాయి. ఎస్సై గోపాల్ బదానే తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ అరచేతిపై సూసైడ్ నోట్ రాసి ఆమె ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సూసైడ్ నోట్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు మరికొన్ని ఆధారాలు దొరికాయి. డాక్టర్ ఆత్మహత్యకు కారణమని భావిస్తున్న ప్రశాంత్ బంకర్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె ఎప్పటి కప్పుడు మెసేజ్‌లు చేసినట్లు పోలీసులు గుర్తించారు. డాక్టర్ సూసైడ్ చేసుకోవడానికి ముందు మానసికంగా చాలా కుంగిపోయి చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ ఇంట్లో మహిళా డాక్టర్ పూజకు హాజరయ్యిందని.. కానీ అక్కడ గొడవ జరిగిన తర్వాత ఆమె అక్కడినుంచి వెళ్లి హోటల్‌లో చేరి, తీవ్ర మనోవేదనతో ఉరి వేసుకొని చనిపోయిందని తెలిపారు. సతారా పోలీసు విభాగానికి చెందిన ఎస్సై గోపాల్ బదానే పలుమార్లు తనపై లైంగిక దాడి చేశాడని ఇప్పటికే ఆమె సూసైడ్ నోట్‌లో తెలిపింది. మరో వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ మానసికంగా వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేయగా.. కేసు విచారణ కొనసాగు తుంది. మహారాష్ట్ర మహిళా సంఘం చైర్‌పర్సన్ రూపాలి చకాంకర్ మాట్లాడుతూ.. బంకర్ ఇంట్లో వైద్యురాలు లక్ష్మీ పూజకు హాజరై, అక్కడ ఫోటోలు తీసుకునే విషయంలో గొడవలు జరిగాయని తెలిపారు. తర్వాత డాక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయిందని.. బంకర్ తండ్రి ఆమెను తిరిగి తీసుకురాగానే, ఆమె మరోసారి హోటల్‌కు వెళ్లిపోయిందని చెప్పారు. ఇదే విషయాన్ని పోలీసు అధికారి తుషార్ దోషి కూడా ధృవీకరించారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

## ఎయిరిండియా బస్సుకు అగ్నిప్రమాదం





**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్ఎఫ్ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

## పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల • మరింతగా తగ్గుతుందన్న అంచనాలు

**హైదరాబాద్, అక్టోబర్ 28:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## 8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

# శాతవాహనకు ఇక జనగామలో స్టాప్

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ- సికింద్రాబాద్- విజయవాడ మధ్య రెగ్యులర్‌గా సర్వీసులందిస్తోన్న శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు స్టాపేజీ కల్పిస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 30 నుంచి ప్రయోగాత్మకంగా ఈ రైలు జనగామ రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని తెలిపింది. విజయవాడ-సికింద్రాబాద్ (12713) శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం క నిమిషం పాటు; సికింద్రాబాద్- విజయవాడ రైలు (12714) సాయంత్రం 5.19/5.20 గంటల మధ్య జనగామ రైల్వే స్టేషన్‌లో ఒక నిమిషం పాటు ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

## అధికారంలోకి రాగానే అమలు • మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

**పాట్నా, అక్టోబర్ 28:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..?

## రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?



మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

**ఫైబర్ వల్ల కలిగే లాభాలు..**

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

**షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..**

ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?**

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు.

కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.



# అధిక బరువును త్వరగా తగ్గించుకోవాలని చూస్తున్నారా..?

## అయితే ఈ సూచనలను పాటించండి..!

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా ఉన్న బరువును తగ్గించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. బరువు అధికంగా ఉండడం వల్ల అనేక వ్యాధులు సైతం వస్తున్నాయి. శరీరంలో ఉన్న కొవ్వును కరిగించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. బరువును తగ్గించుకునేందుకు వ్యాయామం చేయడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం, డైట్‌ను పాటించడం వంటివి చేస్తున్నారు. అయితే వీటితోపాటు కొన్ని సూచనలను పాటించడం వల్ల అధిక బరువు త్వరగా తగ్గుతారు. వీటిని పాటించేందుకు ప్రత్యేకంగా సమయం కేటాయించాల్సిన పనిలేదు. రోజూ మీరు చేసే పనుల్లోనే వీటిని అనుసరించవచ్చు. ఈ సూచనలను పాటిస్తే శరీరంలో కొవ్వు వేగంగా కరిగిపోతుంది. దీంతో బరువు తగ్గాలనుకునే లక్ష్యం త్వరగా నెరవేరుతుంది. ఇక ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**మెట్లను ఎక్కువగా వాడండి..**

ఆఫీసుల్లో పనిచేసేవారు సాధారణంగా ఒక అంతస్తు నుంచి మరో అంతస్తుకు వెళ్లేందుకు లిఫ్ట్‌ను ఎక్కువగా వాడుతారు. పని త్వరగా చేయాలని చెప్పి సహజంగానే లిఫ్ట్‌ను ఉపయోగిస్తారు. అయితే పని వేగంగా చేయాల్సిన అవసరం లేదని అనుకుంటే మెట్లను వాడాలి. వీలైనంత వరకు మెట్లను ఉపయోగించాలి. అవసరం అనుకుంటేనే లిఫ్ట్‌ను వాడాలి. ఇలా మెట్లను ఎక్కువగా వాడడం వల్ల శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. దీంతో శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. బరువు తగ్గుతారు. అలాగే ఆఫీసుల్లో పనిచేసేవారు ఎక్కువగా ఇంటర్‌కామ్ ను ఉపయోగిస్తారు. చిన్న పని కోసం కూడా వారు దాన్ని వాడుతారు. అయితే అంతగా అవసరం లేకపోతే సహ ఉద్యోగుల వద్దకు నడిచి వెళ్లి పని చక్కబెట్టుకోండి. దీని వల్ల కూడా ఎంతో కొంత శారీరక శ్రమ అయి బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**షాపులకు వెళ్లాల్సి వస్తే..**

సాధారణంగా చాలా మంది తమ ఇంటి దగ్గరలో ఉన్న షాపులకు కూడా వాహనాలపై వెళ్తుంటారు. అర్జెంట్ అయితే తప్ప అలా చేయకండి. నడుచుకుంటూ షాప్‌కు వెళ్లండి. లేదా సైకిల్‌ను ఉపయోగించండి. దీని వల్ల శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. బరువు తగ్గాలనుకునే లక్ష్యం నెరవేరుతుంది. అలాగే వారంలో కనీసం ఒక రోజు ఇంట్లో పని చేస్తుండాలి. ఇంటిని శుభ్రం చేయడం, తోట పనిచేయడం, దుమ్ము, ధూళి దులపడం వంటి పనులు చేయాలి. దీని వల్ల కూడా ఎంతో కొంత శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. దీన్ని అలవాటుగా చేసుకుంటే శరీరానికి ఎంతో వ్యాయామం అవుతుంది. దీని వల్ల బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. అలాగే చాలా మంది ఫోన్‌ను గంటల తరబడి మాట్లాడుతుంటారు. అలాంటి వారు ఫోన్ కాల్ వచ్చినప్పుడు సరదాగా బయట అలా నడుస్తూ ఫోన్‌లో మాట్లాడండి. దీంతో శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. బరువు త్వరగా తగ్గుతారు.

**ప్రజా రవాణాను వాడండి..**

మీ ఇంటికి దగ్గరలో ఏదైనా పార్కు లేదా ఖాళీ స్థలం ఉంటే రోజూ అలా బయటకు వచ్చి కాసేపు ప్రకృతిలో గడపండి. ఇలా చేయడం వల్ల కూడా వ్యాయామం చేసినట్లు అవుతుంది. బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఆఫీసులకు చాలా వరకు ప్రజా రవాణా అందుబాటులో ఉంటుంది. కనుక మీ సొంత వాహనం కన్నా ప్రజా రవాణాను ఎక్కువగా ఉపయోగించండి. దీని వల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాదు, మీకు పెట్రోల్ చార్జిల భారం తప్పుతుంది. అలాగే శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. దీంతో బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. అలాగే ఎప్పటికప్పుడు ఏదో ఒక పనిచేస్తూనే ఉండండి. యాక్టివ్‌గా ఉండేందుకు ప్రయత్నించండి. బద్ధకం వీడండి. వీలున్న ప్రతి చోట నడిచేందుకు ప్రయత్నించండి. దీని వల్ల కూడా ఎంతో కొంత శారీరక శ్రమ చేసినట్లు అవుతుంది. ఇలా ఆయా సూచనలను పాటించడం వల్ల శరీరంలోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. దీంతో బరువు తగ్గాలనుకునే లక్ష్యం త్వరగా నెరవేరుతుంది. ఆరోగ్యంగా ఉంటారు.



# ప్రకృతిలో మనకు లభించే అత్యంత పోషక విలువలు కలిగిన సూపర్ ఫుడ్ ఇది.. రోజూ తీసుకుంటే ఎన్నో లాభాలు..!




ప్రకృతి మనకు ఎన్నో రకాల పోషకపదార్థాలను అందజేసింది. వాటిల్లో చాలా వరకు పోషక పదార్థాలను మనం తరచూ తింటూనే ఉన్నాం. అయితే కొన్ని రకాల ఆహారాలను సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. ఎందుకంటే అలాంటి ఆహారాల్లో పోషకాలు అత్యధిక శాతంలో ఉంటాయి. అలా సూపర్ ఫుడ్‌గా పిలవబడే ఆహారాలు చాలా తక్కువగానే ఉన్నాయి. వాటిల్లో స్పిరులినా కూడా ఒకటి. ఇది ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఒక సముద్రపు మొక్క. ఆల్గే జాతికి చెందినది. సముద్ర గర్భంలోనే ఈ మొక్క పెరుగుతుంది. అయితే ఈ మొక్క ఆకుల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. కనుకనే స్పిరులినాను సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. స్పిరులినా మనకు బయట మందుల షాపుల్లో ట్యాబ్లెట్లు, పొడి రూపంలో లభిస్తుంది. ఈ క్రమంలోనే స్పిరులినాను వాడడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**


స్పిరులినాలో ఫైకోసయనిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. స్పిరులినాను తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. స్పిరులినాను తీసుకోవడం వల్ల అలర్జీల నుంచి ఉపశమనం లభిస్తుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీన్ని తీసుకుంటే జ్వరం, ముక్కు కారడం, తుమ్ములు, దురద, వాపులు వంటి అలర్జీ సమస్యలు తగ్గుతాయి. స్పిరులినా డయాబెటిస్ ఉన్నవారికి కూడా మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా తేల్చారు. దీని వల్ల ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**రక్తహీనతకు..**

స్పిరులినాను తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. స్పిరులినాలో ఐరన్ అత్యధిక శాతం ఉంటుంది. కనుక దీన్ని తీసుకుంటే ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. స్పిరులినాను తీసుకోవడం వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఈ విధంగా స్పిరులినా వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

స్పిరులినాను వైద్యులు లేదా పోషకాహార నిపుణుల పర్యవేక్షణలో తీసుకోవాల్సి ఉంటుంది. దీన్ని రోజుకు 3 గ్రాములకు మించి తీసుకోకూడదు. డాక్టర్లు ముందుగా దీన్ని తక్కువ డోసులో ఇచ్చి తరువాత క్రమంగా పెంచుతారు. మార్కెట్‌లో నకిలీ స్పిరులినాను అమ్మే బ్రాండ్లు అనేకం ఉన్నాయి. కనుక బ్రాండెడ్ కంపెనీలు విక్రయించే స్పిరులినాను కొనుగోలు చేయడం ఉత్తమం. ఆర్థరైటిస్ ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్నవారు స్పిరులినాను తీసుకోకూడదు. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# అతిగా నవ్వడం ప్రమాదకరమా?

## నిపుణులు ఏమంటున్నారంటే..

నవ్వు ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇది శారీరక ఒత్తిడి హార్మోన్ల స్థాయిలను తగ్గిస్తుంది. కండరాల ఉద్రిక్తతను తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్‌ఫెక్షన్‌లను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నవ్వు రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తుంది, రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఆందోళన, నిరాశను తగ్గించడంలో నవ్వు సహాయపడుతుంది. మొత్తం శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది. నవ్వడం వలన కండరాలు ఉత్తేజితమవుతాయి, ఇది మంచి వ్యాయామంగా పనిచేస్తుంది. కానీ, కొంతమందికి బిగ్గరగా నవ్వడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఎక్కువ నవ్వడం వల్ల కొన్ని తీవ్రమైన సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, అతిగా నవ్వడం వల్ల కలిగే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**అతిగా నవ్వడం వల్ల కలిగే నష్టాలు**

చాలా బిగ్గరగా నవ్వితే రక్తపోటు అకస్మాత్తుగా పడిపోతుంది, కొంతమందికి మూర్ఛ కూడా రావచ్చు.

గుండె సమస్యలున్నవారు ఎక్కువగా నవ్వితే హార్ట్ బీట్ మారడం, రక్తప్రసారం సమస్యలు రావచ్చు.

చాలా బిగ్గరగా నవ్వడం వల్ల అన్నవాహిక లేదా మన ఆహార పైపు పగిలిపోతుంది. అలాంటి సందర్భాలలో, తక్షణ వైద్య సేవలు అవసరం.

**బిగ్గరగా నవ్వడం వీరికి ప్రమాదం?**

ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు బిగ్గరగా నవ్వకూడదు
గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు
నాడీ సంబంధిత రుగ్మతలు ఉన్నవారు
జీర్ణశయాలు బలహీనంగా ఉన్నవారు

# నేటి నుంచి భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్

## ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అభిషేక్, హెడ్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది. కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. యువ సంచలనం అభిషేక్ శర్మ, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అద్భుత ప్రదర్శన చేశారు. మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు భారత్ - ఆస్ట్రేలియా జట్లు సిద్ధమయ్యాయి. వన్డే సిరీస్‌తో ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌తో పాటు భారత అభిమానులకు కూడా ఓ మంచి బ్రేక్‌ఫాస్ట్ అందించిన ఆసీస్ - ఇండియా జట్లు.. టీ20లతో ఫుల్ మీల్స్ అందించేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ నవంబర్ 8తో ముగియనుంది. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

అక్టోబర్ 29న భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇక రెండో మ్యాచ్ అక్టోబర్ 31న మెల్‌బోర్న్ వేదికగా సాగనుంది. మూడో మ్యాచ్‌లో హెూబర్ట్‌లోని బిలీవర్ ఒవల్ మైదానం వేదికగా నవంబర్ 2న, నాలుగో మ్యాచ్ గోల్డ్ కోస్ట్‌లోని బెల్ పిప్పెన్ ఒవెల్ వేదికగా నవంబర్ 6న.. ఇక చివరి మ్యాచ్ బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా నవంబర్ 8న జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు ప్రారంభం అవుతాయి. మ్యాచ్ లైవ్‌లను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ వేదికగా వీక్షించొచ్చు. ఆస్ట్రేలియా, భారత జట్లలోని ఓపెనర్ల వీరంగం కోసం ఇరు జట్ల అభిమానులు ఎదురుచూస్తున్నారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవల సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. ఆసియా కప్‌లోనూ తన బ్యాటింగ్‌తో టీమిండియాను ఒంటిచేత్తో గెలిపించాడు. మరి ఆసీస్ పిచ్‌లపై ఎలాంటి ప్రభావం చూపుతాడోనని అందరూ



ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండియా అంటేనే విరుచుకుపడే హెడ్, ఈ సిరీస్‌లో ఏ రేంజ్‌లో ఆడతాడో చూడాలి. ట్రావిస్ హెడ్ - అభిషేక్ శర్మ ఇద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఓపెనింగ్ పార్టనర్‌షిప్‌తో ఐపీఎల్‌లో రికార్డులు బద్దలుకొట్టారు. వీళ్లిద్దరితో పాటు టీమిండియా నుంచి తిలక్ శర్మ, ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్‌లు కూడా ప్రత్యేకం కానున్నాయి.

**టీమిండియా స్క్వాడ్**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దుబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

**ఆస్ట్రేలియా స్క్వాడ్**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, మాహ్లీ బియర్డ్‌మన్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షిస్, నాథన్ ఎలిస్, జోష్ హేజెల్‌వుడ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కూహ్నెమన్, మిచెల్ ఒవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జాంపా.

# ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

## టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగులది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021-2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది. ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు. ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్షణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్దివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు. అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది. ప్లీహం గాయం నుంచి పూర్తి కోలుకునేందుకు అయ్యర్‌కు కనీసం 3 నెలల సమయం పట్టనుంది. ఈ లెక్కన అతను ఐపీఎల్ 2026 సీజన్‌తోనే మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చిలో ఐపీఎల్ జరగనున్న సంగతి తెలిసిందే.

## టీ20లో ఆసక్తికర ఘటన




బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హెూప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహెూప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హెుస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హెూల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హెూస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు.




## దుమ్మురేపిన స్మృతి మంధాన!

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్-10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ క్రౌత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

# టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు



టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి పార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికటెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 T20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.



# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్

సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సుధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నానిగా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్ గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్ బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.






# ఉగాదికి అడవిశేష్ డెకాయిట్

అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# మీకేమి అనిపిస్తుందో అదే నిజం..

## ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

## ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.




# శ్రీలీలలో మార్పు.. ఇష్టం లేకపోయినా సరే అలా..!

స్టార్ హీరోయిన్ శ్రీలీల నెక్ట్స్ మాస్ జాతరతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ధమాకా తర్వాత రవితేజ తో కలిసి శ్రీలీల చేసిన సినిమా ఇది. అందుకే ఈ సినిమా మీద చాలా హైప్ ఉంది. ఐతే మాస్ జాతరలో తనది ఒక ప్రత్యేకమైన పాత్ర అంటుంది అమ్మడు. మాస్ పాత్రలు చేయాలని ఉంటుంది కానీ తనకు అలాంటి రోల్స్ రావట్లేదని చెబుతుంది శ్రీలీల. ఇక ఈమధ్య తన లుక్ లో మార్పుల వెనక సీక్రెట్ బయట పెట్టింది శ్రీలీల. వరుస స్టార్ సినిమాలతో బిజీ అయిన శ్రీలీల సరైన డైట్ పాటించక కాస్త బొద్దుగా మారింది. అంతేకాదు ఆమెకు అమ్మమ్మ వాళ్లు చేసే అరిసెలు అంటే చాలా ఇష్టమట. ఒంగోలు నుంచి అరిసెలు వస్తే మొత్తం ప్యాకెట్ తినేదాకా లేచేది కాదట శ్రీలీల. ఐతే ఇప్పుడు అలా తినడం మానేసి తన లుక్ మీద చాలా ఫోకస్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది శ్రీలీల. అందుకే ఈమధ్య అమ్మడు పూర్తిగా స్లిమ్ లుక్ అయ్యింది. ఫుడ్ విషయంలో కండీషన్స్ అప్లై చేసుకుంటున్నా.. ఒక డాక్టర్ గా ఎలాంటి ఫుడ్ తీసుకుంటే బెటర్ అని తెలుసు కాబట్టి అలాంటి ఫుడ్ తోనే మెయింటైన్ చేస్తున్నా అంటుంది శ్రీలీల.

తనను చూడటానికి థియేటర్ కి వచ్చే ఆడియన్స్ కి బాగా కనిపించాలి కదా అంటూ తనలో ఈ మార్పు వెనక రీజన్ చెప్పింది శ్రీలీల. రవితేజ మాస్ జాతరలో శ్రీలీల నిజంగానే ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉంది. తెలుగులోనే కాదు బాలీవుడ్ లో శ్రీలీల తెరంగేట్రం చేసింది. కార్తీక్ ఆర్యన్ తో ఆమె చేస్తున్న సినిమా ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. తెలుగులో టాప్ స్టార్స్ తో నటిస్తున్న శ్రీలీల తనకు పోటీగా వస్తున్న భామలకు టఫ్ ఫైట్ ఇచ్చేందుకు ఇక మీదట గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత ఉన్న రోల్స్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యింది. ఐతే శ్రీలీల అనగానే ఆడియన్స్ అందరికీ ఆమె డాన్స్ మాత్రమే గుర్తొచ్చేలా చేసిన ఈ అమ్మడు లేటెస్ట్ స్లిం లుక్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది. సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన హీరోయిన్స్ చాలా తక్కువ ఉన్నారు. ఐతే శ్రీలీల మాత్రం తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఉండేలా చూస్తుంది. కార్తీక్ ఆర్యన్ తో తొలి సినిమా సైన్ చేసిన అమ్మడు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. శ్రీలీల అటు తమిళ్ లో కూడా పరాశక్తి సినిమాలో ఛాన్స్ అందుకుంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాలో రవి మోహన్, అథర్వ మురళి కూడా నటించారు.

# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463